# అపొస్తలుల కార్యములలో మన రాజు సువార్తీకరణ యొక్క ఫలితము

## (The Result of Our King's Evangelism in Acts)

క్రిందివ్వబడిన విషయము "దేవుని రాజ్యము" పుస్తకము 5వ భాగము నుండి సంగ్రహించ బడినది. ఈ పుస్తకము ఈ గ్రంథకర్త వ్రాసినదే.

**సంగ్రహణ:**

*మానవులంతా తనకు కుమారులుగా ఉండటానికే దేవుడు వారిని సృష్టించటము వాస్తవమైతే దేవుని రాజ్యాన్ని పాలించే దైవిక రాజుగా యేసు ఈ "అంత్య దినాల్లో" ఏమి సాధించాలి? క్రొత్త నిబంధనలో వ్రాయబడినట్టుగా ఆయన సాధింపగోరినదేదో అదే సంభవించినది. దేవుని రాజ్యము అనే పేరుతో పిలువబడే ఈ పాఠ్యక్రమం ఐదవ భాగములో మనం చదువుకోబోయే అంశమిదే.*

*దేవుని ఉద్దేశాన్ని అమలు జరపబటానికి ఆయన ఏకైక కుమారుడైన యేసుక్రీస్తు మానవుల్ని దేవునితో సమాధానపరచాలి (2 కొరింథీ. 5:17-19). యేసు యొక్క సమాధానపరిచర్యలో నాలుగు ముఖ్య భాగాలున్నాయి. లోకానికి సువార్త ప్రకటిం చటం, లోక పరిధి నుండి పిలువబడిన వారిని క్రీస్తునందు "కూర్చుండ బెట్టం," సంఘాన్ని పరిశుద్ధపరచటం, విశ్వాసుల కోసం యేసు తిరిగి రావటం అనేవి నాలుగు ముఖ్య భాగాలు. శరీరధారి కావటం, మంచి చెడ్డల తెలివి కలిగియుండి శరీరములో జీవించి, చెడును ఎన్నుకొనక పోవటం, సిలువపై మరణించడం అను మూడు విధాలుగా యేసు తన పాత్రను నెరవేర్చాడు (ఫిలిప్పీ. 2:5-11; 2 కొరింథీ. 5:1; 1 పేతురు 2:24)*

*ఈ అంత్యదినములలో మన రాజు అమలు జరిపే తన రాజ్య నిర్వహణలో సువార్త ప్రకటన ఇమిడి ఉంది (మత్తయి 28:19). సువార్త ప్రకటన లేని పక్షంలో యేసు సమాధాన పరిచర్య ప్రకటన చేయబడదు. నశించిన వారికి మంచి వర్తమానాన్ని అనుగ్రహించటమే సువార్త ప్రకటన. యేసు రక్తానికి ఆపాదింప బడ్డశక్తి, విలువలే మంచివార్త.*

**సంగ్రహణ సమాప్తం**

అపొస్తలుల కార్యములలో యేసు ముప్పై సంవత్సరముల సువార్తీకరణ కథ యొక్క ఒక ఫలితము: రాజ్యము యొక్క విత్తనము విత్తబడినది మరియు యూదా యెరూషలేము నుండి అన్యుల రోమా వరకు సంఘములుకట్టబడినవి. "లోక రాజ్యము నుండి ప్రజలు క్రీస్తునందు కూర్చుండుట."తో ఇది సమానము. దేవుని ప్రజల యొక్క ఈ సంఘములలో ప్రతి జాతి ప్రజల నుండి సభ్యులున్నారు. రెండు వర్గముల ప్రజలు యూదులు, అన్యులు. రోమా సామ్రాజ్యపు అన్యులలో గ్రీకులు, గ్రీకేతరులు ఉన్నారు. రోమా 1:14లో గ్రీకు మాట బార్బరస్.

యేసు దేవుని రాజ్యముపై రాజైనప్పుడు, వ్యక్తిగత గుర్తింపు కొరకైన వర్గ/జాతి ఉద్దేశమును తీసివేసినాడు."ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు, యేసు క్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు" (గలతీ. 3:28). దేవుడు యూదులు/అన్యులు గోడను పడగొట్టిన దాని ఫలితమును మనము నాలుగవ భాగములో చదువుతాము. మరియు "పళ్ళెము తువ్వాలు" నాయకత్వ మనస్సును యేసు ప్రదర్శించి సంఘ నాయకుల కొరకు నియమించిన దానిని మనము మరొక సారి చూస్తాము. ఇది మొదటి భాగము, మొదటి పాఠములో పరిచయము చేయబడినది.

అపొస్తలుల కార్యములు, క్రొత్త నిబంధనలో అనేక పత్రికల కొరకు చారిత్రక, భౌగోళిక సందర్భమయినందున, అపొస్తలుడైన పౌలు చారిత్రక కాలములో అతని నుండి పత్రికలు పొందిన సంఘముల క్లుప్త అవలోకనము చేయ కోరుకొందము. పరిసయ్యులు మరియు ఇతర "స్వలాభాపేక్షులు" అయిన ప్రజల వ్యతిరేకత అపొస్తలుల కార్యములలో వ్యక్తిగత వృత్తాంతపు సందర్భములో గుర్తింపబడుతుంది (గలతీ. 6:12, 13; 2 కొరింథీ. 2:17). ఈ సమాచారము పత్రికలు చదువుటకు వ్యాఖ్యాన పద్ధతిలో పనిచేస్తుంది.

రాజ్యము ఎలా పనిజేస్తుందో అర్థము చేసికొనుటకు మొదట మనము "ప్రభుత్వము యొక్క రూపమేమిటి?" అని ప్రశ్నించాలి. దేవుని రాజ్యము సర్వశక్తుడైన దేవుని ద్వారా పరిపాలింప బడుతుందని మనమర్థము చేసుకొనియున్నాము (ఆది. 17:1; 1 తిమోతి 6:13-16). దేవుని సృష్టియైన మానవజాతి నుండి దేవునికి ఫలములు తీసుకొని వచ్చుటకు దేవుని రాజ్యముపై యేసుక్రీస్తుకు అధికారమివ్వబడియున్నది (1 కొరింథీ. 8:6; 1 తిమోతి 2:5,6). దేవుడు తన్నుతాను తన కుమారుని పరిపాలన క్రింద ఉంచుకొనలేదు (1 కొరింథీ. 15:27).

యేసు పరిపాలించుటకు తనకు అధికారమియ్యబడిన రీతిగా దేవుని రాజ్యమును పరిపాలిస్తున్నాడు (లూకా 10:22; మత్తయి 28:18). దేవుని సంఘమును యేసు పరిపాలిస్తాడు (1 తిమోతి 3:15). ప్రపంచమంతట వ్యాప్తించిన సంఘము క్రీస్తు రక్తము ద్వారా కొనబడింది అపొ. కార్య. 20:27, 28లో ఎఫెస్సు సంఘము వ్యక్తిగతముగా పెద్దల ఆధీనములో ఉన్నదని మనమెరుగుదుము. దేవుని సంఘపు ప్రతి సభలోని ప్రతి క్రైస్తవుని ప్రశ్న "యేసు ప్రతి సంఘమును ఎలా పరిపాలిస్తాడు? అని అడుగుట. యేసు ప్రతి సంఘమును పరిపాలించు ఒక పద్ధతి పెద్దలద్వారా అయిఉన్నది (1 తిమోతి 5:17-19). ఒక పెద్ద బోధించవచ్చును, ఉపదేశించవచ్చును; అయితే బోధకుడు ఎప్పుడూ సంఘమును పరిపాలించ కూడదు. పౌలు అపొస్తలత్వము ద్వారా తిమోతి తీతులు సంఘములపై తమ అధికారమును పొందిరి.

చివరగా, "క్రీస్తునందు" దేవుని సువార్తీకరణ ప్రణాళికలో ప్రతి క్రైస్తవుని వ్యక్తిగత పాత్రను మనము పరిశీలించుదము. దేవుని రాజ్యము అని పేరు పెట్టబడిన పుస్తకము నాలుగవ భాగము, పద్నాలుగవ పాఠములో, "సువార్తీకరణ" అనుపేరుగల పాఠమును నీవు కనుగొనవచ్చును. అపొస్తలుల కార్యముల మన చివరిపాఠములో ఈ పాఠము నుండి కొన్ని సంగ్రహణలు మనము ఉపయోగించ వచ్చును.